క్లుప్తంగా...

ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షులు అశ్విని మార్గం తదితరులు

అబిడ్స్: ప్రజల్లో స్నేహభావాలు పెంపొందించేందుకు ఇఫ్తార్ విందులు దోహదపడుతాయని ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షులు అశ్వినిమార్గం పేర్కొన్నారు. శంకర్‌జీ సొసైటీ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ప్రసంగించారు. హిందూ, ముస్లింల ఐక్యతకు, మత సామరస్యానికి ప్రతీకగా ఈ వేడుకలు నిలుస్తాయన్నారు. రంజాన్ మాసంలో ప్రతి సంవత్సరం ఇఫ్తార్ వేడుకలు నిర్వహించి మత సమరస్యానికి ప్రతీకగా తాము నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ మిశ్రా, సయ్యద్ జిలాని పాల్గొన్నారు.

చలివేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలి



చల్లటి పానియాలను అందజేస్తున్న పంకజ్‌కుమార్ అగర్వాల్

చార్మినార్: చలివేంద్రాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని హైదరాబాద్ కుంభమేళ అగ్రవాల్ బంధు, అశోక్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పంకజ్ కుమార్ అగర్వాల్ అన్నారు. వస్త్ర వ్యాపారానికి ప్రధాన కేంద్రమైన రికాబ్‌గంజ్‌లో ఆదివారం ఆయన దాహార్తులకు చల్లటి పానియాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికే చలివేంద్రాలను కొనసాగిస్తున్నామన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

సుల్తాన్‌బజార్: ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జాంబాగ్ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ సూచించారు. అగర్వాల్ సేవాదళ్, బద్రి విశాల్, పన్నాలాల్, పిత్తిట్రస్ట్ సౌజన్యంతో జైస్వాల్ సమితి ఆధ్వర్యంలో జాంబాగ్ డివిజన్‌లో మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాంబాగ్ డివిజన్ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు వివిధ వైద్య పరీక్షలు, చికిత్సలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, చికిత్సలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య

లంగర్‌హౌస్: కుటుంబ కలహాలతో ఆర్మీ జవాను భార్య ఆత్మహత్య చేసుకున్న ఘటన లంగర్‌హౌస్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గిద్దలూరుకు చెందిన శివ లంగర్‌హౌస్‌లోని మిలటరీ ఆస్పత్రిలో హవల్దార్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. భార్య లక్ష్మి(38), కుమారుడు, కూతురుతో కలిసి లంగర్‌హౌస్ పెన్షన్‌పురలో అద్దెకు ఉంటున్నారు. కొద్ది కాలంగా కుటుంబ కలహాలతో బాధపడుతుండగా ఆదివారం ఉదయం శివ విధులు వెళ్లాడు. మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో లక్ష్మి గదిలోకి వెళ్లి ఉరి వేసుకుంది. పక్క గదిలో ఉన్న కూతురు తన తల్లి కోసం గది తలుపులు బాదినా ప్రయోజనం లేక అరవడంతో చుట్టుపక్కల వారు పరుగెత్తుకు వచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు.

బెట్టింగ్‌కు పాల్పడిన వ్యక్తి అరెస్టు

జియాగూడ: కొందరు వ్యక్తులతో కలిసి ఓ వ్యక్తి ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతుండగా పోలీసులు పట్టుకుని అతడి వద్ద నుంచి రూ.11,500, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్న ఘటన ఆదివారం కుల్సుంపురా పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పోలీస్‌స్టేషన్ పరిధిలోని ముస్తయిద్‌పురా బడా బంద ప్రాంతానికి చెందిన అజర్‌ఖాన్ (27) ప్రైవేటు జాబ్ చేస్తున్నాడు. ఆదివారం స్నేహితులతో కలిసి ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడుతుండగా సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి పట్టుకున్నారు.

కేసీఆర్‌ను మళ్లీ సీఎంగా గెలిపించుకుందాం



మాట్లాడుతున్న మంత్రి తలసాని

మంత్రి తలసాని శ్రీనివాస్

సుల్తాన్‌బజార్: తెలంగాణ రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి కేసీఆర్‌ను సీఎంగా గెలిపించాలని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బీఆర్‌ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ మమతా సంతోష్‌గుప్తా ఆధ్వర్యంలో కింగ్‌కోఠిలోని రూబీ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం నిర్వహించిన పార్టీ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సమ్మేళనానికి పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్ నాయకులు, పార్టీ శ్రేణులు తరలివచ్చారు. అంతకు ముందు బొగ్గులకుంట చౌరస్తా నుంచి భారీ ఎత్తున మమతా సంతోష్‌గుప్తా, ఇతర నాయకులు ర్యాలీగా రూబీ ఫంక్షన్ హాల్‌కు చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, హైదరాబాద్ బీఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ దాసోజు శ్రవణ్‌కుమార్, నియోజకవర్గం ఇన్‌చార్జ్ నందకిశోర్ వ్యాస్ బిలాల్ హాజరై కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.



పాలాభిషేకం చేస్తున్న మంత్రి తలసాని, దాసోజు శ్రవణ్, నందకిశోర్ వ్యాస్ బిలాల్

మంత్రి తలసాని మాట్లాడుతూ.. గోషామహల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజాసింగ్ రాముడి పేరు చెబుతూ రాజకీయాలు చేస్తున్నారే తప్పా..! ప్రజల సమస్యలను విస్మరిస్తున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో రాజాసింగ్‌ను ఓడించి బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నగర బీఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ దాసోజు శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ దేశాన్ని ఆదాని, అంబానీలకు తాకట్టుపెట్టారని విమర్శించారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఆశయాలను నెరవేర్చేందుకే సాగర్‌తీరాన 125 అడుగుల విగ్రహాన్ని నిర్మించారని, దీనిని కూడా బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయం చేయడం సిగ్గుచేటు అన్నారు. రానున్న ఎన్నికల్లో ఎలాంటి గ్రూపు రాజకీయాలు చేయకుండా గోషామహల్ నియోజకవర్గం నుంచి సీఎం కేసీఆర్ బలపరచిన ఎమ్మెల్యే అభ్యర్థిని సమష్టిగా గెలిపించుకోవాలని ఆయన కార్యకర్తలను సూచించారు. గోషామహల్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ నందకిశోర్ వ్యాస్ బిలాల్ మాట్లాడుతూ.. నియోజకవర్గం నలుమూలలా కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ఉండి బీజేపీని ఓడించాలన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ పథకాలను అందరికీ అందేలా చూడాలన్నారు. అనంతరం మాజీ కార్పొరేటర్ మమతాగుప్తా, బీఆర్‌ఎస్ నాయకుడు సంతోష్‌గుప్తా మాట్లాడుతూ.. డివిజన్ నలుమూలలా పార్టీని పటిష్టం చేస్తూ ప్రభుత్వ పథకాలను అందరికీ అందజేస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్, బీఆర్‌ఎస్ నాయకులు ఆర్‌వీ మహేందర్‌కుమార్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, శీలం సరస్వతి, రాబ్సన్, దిలీప్ ఘనాటే, శ్రీనివాస్‌యాదవ్, నాగరాజుగుప్తా పాల్గొన్నారు.

దళితుల అభ్యున్నతికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి



మాట్లాడుతున్న హోంమంత్రి మహమూద్ అలీ

హోం మంత్రి మహమూద్ అలీ

జియాగూడ: దళితుల అభ్యున్నతికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. ఈ మేరకు ఆదివారం జియాగూడలోని ఎస్‌బీపీ గార్డెన్‌లో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్, విద్యావికాస్ అవార్డ్స్–2023 కార్యక్రమం మిత్ర అసోసియేట్ ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ మిత్రకృష్ణ నేతృత్వంలో ఏర్పాటయ్యింది. ముఖ్యఅతిథిగా హాజరైన హోం మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్సీ ఎంఎస్. ప్రభాకర్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఏర్పాటైన సమావేశంలో వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం దళితుల అభ్యున్నతికి అన్ని విధాల పాటుపడుతుందన్నారు. కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ మాట్లాడుతూ.. దళితుల కోసం ఎంఐఎం కృషి చేస్తుందని, వారికి ఎలాంటి సమస్యలు ఉన్నా పార్టీ ముందుండి వాటి సమస్య పరిష్కారం అయ్యేంత వరకు కృషి చేస్తుందన్నారు. మిత్ర అసోసియేట్, డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ విద్యావికాస్ అవార్డ్స్ చైర్మన్, మాజీ కార్పొరేటర్ మిత్రకృష్ణ మాట్లాడుతూ.. అంబేడ్కర్ విద్యా వికాస్ అవార్డులను దళితులు, వెనుకబడిన తరగతుల వారికి ముఖ్యంగా సంఘసేవా, క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు, విద్యాభివృద్ధికి కృషి చేసిన పాఠశాలల యాజమానులకు, మెరిట్ సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేసి వారిని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ పుస్తకాన్ని హోం మంత్రి మహమూద్ అలీ, ఎంఎస్. ప్రభాకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రముఖ సంఘ సేవకుడు రాజువస్తాద్, ఐపీఎస్ అధికారి ముస్తఫా హసీమ్, మాజీ కార్పొరేటర్ పరమేశ్వరీ సింగ్, బంగారి ప్రకాష్, సీనియర్ నేత జేపీ. రాజు, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కావూరి వెంకటేష్, యువజన నాయకుడు అభిషేక్ మిత్ర పాల్గొన్నారు.

షేక్‌పేట్ సూర్యనగర్ కాలనీ పార్కుకు అవార్డు



ఉత్తమ పార్కు అవార్డును అందజేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

గోల్కొండ: కాలనీ సంక్షేమ సంఘాల వారు తమ కాలనీలలో పార్కులు అభివృద్ధి చేయడానికి ముందుకు రావాలని మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. 7వ గార్డెన్ ఫెస్టివల్‌లో సూర్యనగర్ కాలనీలోని పార్కుకు మొదటి బహుమతి వచ్చిన సందర్భంగా ఈ అవార్డును ఆదివారం మంత్రి నిరంజన్‌రెడ్డి సూర్యనగర్ కాలనీ ప్రతినిధి ఆసిఫ్ హుస్సేన్ సోహెల్‌కు అందజేశారు. బల్దియా జోనల్ కమిషనర్‌తో పాటు ఉద్యాన వన శాఖ అధికారులు, పారిశుద్ధ్య విభాగం జలమండలి అధికారుల సహకారం వల్లే పార్కుకు బహుమతి వచ్చిందని ఈ సందర్భంగా సోహెల్ అన్నారు.

కార్వాన్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి

గోల్కొండ: కార్వాన్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానానని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. వరదనీటి పైప్‌లైన్ పనులు సకాలంలో పూర్తి చేయించాలని పలువురు మజ్లిస్ నాయకులు ఆదివారం ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్వాన్ నియోజకవర్గంలో రూ.292 కోట్లతో డ్రైనేజీ పనులు జరుగుతున్నాయన్నారు. వీటిలో వరదనీటి పైప్‌లైన్ పనులు ముఖ్యమైనవన్నారు. ఈ పనుల్లో జాప్యం జరగకుండా తాను క్రమం తప్పకుండా ఆ పనుల కాంట్రాక్టర్లతో మాట్లాడుతున్నానన్నారు. అంతే కాకుండా సంబంధిత అధికారులతో కలిసి టోలిచౌకి, నానల్‌నగర్, లంగ్‌హౌస్ డివిజన్లలో జరుగుతున్న పనులను పర్యవేక్షిస్తున్నానన్నారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా ట్రాఫిక్ పోలీసులతో వాహనాలను దారిమళ్లించడం జరుగుతుందన్నారు. పైప్‌లైన్ పనుల కోసం తవ్వకాల సందర్భంగా రోడ్డుపై వేసిన మట్టిని ఎప్పటికప్పుడు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్లను కోరాన్నన్నారు. నియోజకవర్గంలో తాను స్వయంగా పర్యటిస్తూ ప్రజలను కలుసుకుంటున్నానన్నారు. వారి సమస్యలను తెలుసుకుని వాటిని సంబంధిత అధికారులకు తెలుపుతున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నానల్‌నగర్ కార్పొరేటర్ నసీరుద్దీన్, మజ్లిస్ నాయకు మతీన్ ఖాద్రీ, హబీబ్ చావూస్ తదితరులు ఉన్నారు.



మజ్లిస్ నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌసర్

సీపీఎస్ ఉద్యోగుల భారీ పెన్షన్ కానిస్ట్యూషన్ మార్చ్

సుల్తాన్‌బజార్: ఆర్టికల్ 309 ప్రకారం పెన్షన్ అనేది ఉద్యోగుల సామాజిక హక్కు అని, దానిని ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని టీఎస్ సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు నరేందర్‌రావు ఆరోపించారు. ఈ మేరకు టీఎస్‌సీపీఎస్‌ఈయూ హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపులో భాగంగా సీపీఎస్‌ను రద్దు చేస్తూ పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని ఆదివారం బషీర్‌బాగ్ నుంచి ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం వరకు పెన్షన్ కానిస్ట్యూషన్ మార్చ్ నిర్వహించారు. అనంతరం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ మాట్లాడుతూ.. ఒకే స్థాయిలో పని చేస్తున్న ఉద్యోగులకు రెండు రకాల పెన్షన్లు అమలు చేయడమంటే అది ఆర్టికల్ 14కు విరుద్ధమన్నారు. నాటి ప్రభుత్వాలు తీసుకువచ్చిన పీఎఫ్ ఆర్‌డీఏ చట్టాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు జరిపేలా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి నరేష్‌గౌడ్, అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి నాయక్, సత్యనారాయణ, కోటకొండ పవన్, షఫీ, శ్యామ్ సుందర్, అరవింద్, సుధాకర్, మహేందర్, వసుంధర, ప్రసన్న పాల్గొన్నారు.



పెన్షన్ కానిస్ట్యూషన్ మార్చ్‌లో సీపీఎస్ ఉద్యోగులు

పులికొండ సుబ్బాచారికి పురస్కారం ప్రదానం



పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న డాక్టర్ కేవీ రమణాచారి

సుల్తాన్‌బజార్: శ్రీకృష్ణ దేవారాయ తెలుగు భాషా నిలయం ఆధ్వర్యంలో జానపద సాహిత్య ఉద్ధారకుడు డాక్టర్ బిరుదురాజు రామరాజు స్మారక పురస్కార కార్యక్రమం ఆదివారం సాయంత్రం సుల్తాన్ బజార్‌లోని భాషా నిలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కేవీ.రమణాచారి హాజరై డాక్టర్ పులికొండ సుబ్బాచారికి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రమణాచారి మాట్లాడుతూ.. శ్రీకృష్ణ దేవారాయ తెలుగు భాషా నిలయం కవులకు, రచయితలకు సాహిత్యాలు పుట్టినిల్లులాంటివన్నారు. ఈ భాషా నిలయంలో బిరుదురాజు రామరాజు స్మారక పురస్కారాన్ని సుబ్బాచారికి ప్రదానం చేయడం ఎంతో సముచితమన్నారు. ఇలాంటి సాహిత్య కార్యక్రమాలు సాహితీ ప్రియులు మునుముందు భాషా నిలయంలో నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాళోజీ పురస్కార గ్రహీత అమ్మంగి వేణుగోపాల్, భాషా నిలయం అధ్యక్షుడు నూతి శంకర్‌రావు, గౌరవ కార్యదర్శి ఉడయ్‌వర్లుతో పాటు సాహితీ ప్రియులు పాల్గొన్నారు.

భాగ్యలక్ష్మి అమ్మవారికి పూజలు

చార్మినార్: కర్ణాటక ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించి తిరిగి అధికారాన్ని చేజిక్కించుకుంటామని కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు, ప్రస్తుతం బీదర్ సౌత్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేయనున్న శైలేందర్ బెల్దాలే దీమా వ్యక్తం చేశారు. టీఎస్ బసవ కేంద్రం అధ్యక్షుడు నాగేందర్ మాశెట్టితో కలిసి ఆయన ఆదివారం రాత్రి చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ.. కర్ణాటక ప్రజలు తమ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.



పూజలు నిర్వహిస్తున్న శైలేందర్ బెల్దాలే, నాగేందర్ మాశెట్టి తదితరులు

అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరం



ఉస్మానియా సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అఫ్జల్‌గంజ్: అగ్ని ప్రమాదాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఉస్మానియా ఆస్పత్రి అవుట్ పోస్టు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎస్. ప్రేమ్‌రాజ్ అన్నారు. ఆదివారం ఆస్పత్రిలోని ఓపీ భవనం వద్ద సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బందికి అవగాహన కల్పించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. చిన్నపాటి సిలిండర్లు ఎల్లప్పుడు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని, అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు.

రాజు వస్తాద్‌కు సన్మానం



రాజు వస్తాద్‌ను సన్మానిస్తున్న సాయిబాబాచారి

గోల్కొండ: సమాజ సేవకు వెలకట్టలేమని ప్రముఖ సంఘ సేవకుడు, దళితరత్న ఎస్.రాజు వస్తాద్ అన్నారు. ఆయనకు దళితరత్న అవార్డు వచ్చిన సందర్భంగా ఆదివారం గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవారి వృత్తిపని సంఘం వారు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటువంటి అవార్డులు బాధ్యతలను పెంచడమే కాకుండా రెట్టింపు ఉత్సాహంతో సేవా కార్యక్రమాలు చేయడానికి ప్రోత్సహిస్తాయని ఆయన అన్నారు. నాలుగు దశాబ్దాలుగా సమాజ సేవలో ఉన్నానని, అన్ని వర్గాలను కలుపుకుంటే ముందుకు సాగుతున్నానన్నారు. సంఘం అధ్యక్షుడు బొమ్మల సాయిబాబా చారి, మల్లేష్ చారి, సురేష్ చారి శ్రీకాంత్‌చారి, కిట్టు ఉన్నారు.

కురకుల కృష్ణకు ..



కృష్ణను సన్మానించి మెమెంటో అందజేస్తున్న దృశ్యం

గోల్కొండ: కార్వాన్ ఆర్య సమాజ్‌లో గల ద్వాదశ జ్యోతిర్లంగ దేవస్థానం 25వ వార్షికోత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. విశ్వాంజనేయ భక్త సమాజం వారిరి ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాలకు కాంగ్రెస్ కార్వాన్ ఏ–బ్లాక్ అధ్యక్షుడు కురకుల కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఆయనకు శాలువా కప్పి మెమొంటో అందించి సన్మానించారు.

సందడే..సందడి



చార్మినార్-మక్కా మసీదు రోడ్డులో..

చార్మినార్: పాతబస్తీ చార్మినార్ ఆదివారం పరిసరాలు జనంతో నిండిపోయాయి. ఎటు చూసినా జనమే. మదీనా సర్కిల్ నుంచి చార్మినార్ కట్టడం వరకు ప్రజలు కాలినడకన ప్రధాన రోడ్డుపై వెళ్లారు. వాహనాలు ముందుకు వెళ్లడానికి ఏమాత్రం అవకాశం లేకుండా పోయింది. ఓవైపు రంజాన్ మార్కెట్ కొనసాగుతుండగా.. మరోవైపు సెలవుదినం ఆదివారం కావడంతో పాతబస్తీ చార్మినార్ పరిసరాలు అటు వినియోగదారులు.. ఇటు సందర్శకులతో కిటకిటలాడాయి. రంజాన్ మార్కెట్ దృష్ట్యా గుల్జార్‌హౌజ్-చార్మినార్ వైపు వచ్చే వాహనాలు ట్రాఫిక్‌లో గంటల తరబడి నిలిచిపోయాయి.

గవర్నర్‌కు 'అమ్మకు అక్షర నైవేద్యం' పుస్తకం అందజేత

చాంద్రాయణగుట్ట: తెలంగాణ సాహితీ చరిత్రలో మొట్టమొదటి సారిగా 'అమ్మకు అక్షర నైవేద్యం' లాంటి పుస్తకం రావడం అభినందనీయమని రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర్ రాజన్ అన్నారు. మహంకాళి మహేష్‌గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ ప్రవీన్‌గౌడ్, అధ్యక్షుడు అరవింద్‌కుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ గవర్నర్‌ను రాజ్‌భవన్‌లో కలిసి పూలబొకే, పుస్తకాన్ని అందజేశారు. ఇతర భాషల్లో కూడా ఈ పుస్తకాన్ని అనువదించాలని ఆమె సూచించారని అరవింద్‌గౌడ్ తెలిపారు.



పుస్తకాన్ని అందజేస్తున్న అరవింద్‌గౌడ్ తదితరులు

హిందూ శ్మశాన వాటికలను అభివృద్ధి చేయండి



మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

చాంద్రాయణగుట్ట: గ్రేటర్ నగరంలోని హిందూ శ్మశాన వాటికలను అభివృద్ధి చేయాలని గ్రేటర్ హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాల బ్యాగరి వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్‌రావు, వర్కింగ్ ప్రసిడెంట్ పేరోజి మహేశ్వర్ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయనను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని హిందూ శ్మశాన వాటికలు పెద్ద ఎత్తున కబ్జా బారిన పడుతున్నాయన్నారు. శ్మశాన వాటికలన్నింటినీ అభివృద్ధి చేసి బ్యాగరి కులస్తులకు ఇచ్చినట్లయితే కబ్జాకు అవకాశం లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు పద్మాకర్, శ్రీనివాసారావు, జాన్, జగన్, జనార్దన్, వేముల, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కొమ్ముల నరేందర్

అబిడ్స్: బాబూ జగ్జీవన్‌రామ్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే కేసీఆర్ అభినందన సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్ర సచివాలయానికి డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ పేరు నామకరణం చేయడంతో ఈనెల 21న కేసీఆర్‌కు కృతజ్ఞతా సభ నిర్వహిస్తున్నట్లు బాబూ జగ్జీవన్‌రామ్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు కొమ్ముల నరేందర్ తెలిపారు. అభినందన సభ పోస్టర్‌ను మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, కొమ్ముల నరేందర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూసల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, విప్లవ గాంధీ, ఆరెపల్లి రాజేందర్, రత్నాకర్, దుగ్గి సాయికృష్ణ, గంధం రాములు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 10కే రన్



చార్మినార్: ఈనెల 18న నిర్వహించే ప్రపంచ వారసత్వ దినోత్సవాలను పురస్కరించుకుని చార్మినార్ నుంచి గోల్కొండ కోట వరకు ఆదివారం 10కే రన్ జరిగింది. పలువురు యువకులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ రన్‌ను పర్యాటక శాఖ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా జెండా ఊపి చార్మినార్ వద్ద ప్రారంభించారు. కేఎస్‌ఆర్ ఈవెంట్స్, డెక్లథ్లాన్ సంయుక్తాధ్వర్యంలో ఓమ్ని హాస్పిటల్ ఫర్ ఆర్థోపెడిక్స్ అండ్ మల్టీ స్పెషాలిటీ ఈ ర్యాలీని గోల్కొండ వరకు నిర్వహించింది. కోయంబత్తూర్, పూనే తదితర ప్రాంతాల నుంచి వచ్చి ర్యాలీలో పాల్గొన్న 150 మందికి ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఉదయ్ ప్రకాష్ మెడల్స్ అందజేశారు.

సందడిగా భారతీయ యోగ్ సంస్థాన్ స్థాపన దివస్



వేడుకల్లో బెలూన్స్ ఎగరవేస్తున్న బ్రిజ్‌లాల్ తపాడియా, సుధీర్ కులకర్ణి తదితరులు



యోగాసనాలు చేస్తున్న సభ్యులు

నాంపల్లి: భారతీయ యోగ్ సంస్థాన్ 57వ స్థాపన దివస్ వేడుకలు సందడిగా నిర్వహించారు. జంట నగరాల్లోన్ని భారతీయ యోగ్ సంస్థాన్ యోగా శిబిరాలకు చెందిన వందలాది మంది యోగా శిక్షకులు పాల్గొనే స్థాపన దివస్ వేడుకలు జోరుగా నిర్వహించారు. పబ్లిక్ గార్డెన్‌లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్యాట్రన్ బ్రిజ్‌లాల్ తపాడియా, తెలంగాణ భారతీయ యోగ్ సంస్థాన్ ఈస్ట్ అధ్యక్షుడు సుధీర్ కులకర్ణి వేడుకలను జ్యోతి ప్రజ్వలన, బెలూన్లు ఎగరవేసి సరస్వతి వందనంతో ప్రారంభించారు. ముందుగా సంస్థాన్ వేడుకల్లో పాల్గొన్న వారందరికీ పలు విధాల యోగాసనాలు చేయించి ఆ ఆసనాలతో మానవుని శరీరానికి కలిగే లాభాలను వివరించారు. బ్రిజ్‌లాల్ తపాడియా, సుధీర్ కులకర్ణి మాట్లాడుతూ.. ప్రతిరోజూ ప్రతిఒక్కరూ గంట సేపు అయినా యోగాసనాలు చేస్తే ఆరోగ్యకరంగా జీవిస్తారన్నారు. భారత్ యోగ్ సంస్థాన్ ఆధ్వర్యంలో ఉచితంగా యోగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమల్‌జీ, వాణిజీ, ఏఎస్.చారి, పి.వెంకటేశ్వర్లు, నరేందర్‌సింగ్, యోగేందర్‌రావు, మధుసుధన్, సత్యనారాయణ్, నాంపల్లి నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఉపాధ్యక్షులు మెట్టు వెంకటేష్, గ్రేటర్ బీజేపీ నాయకులు మహేష్ తివారి పాల్గొన్నారు.

గొప్ప మానవతావాది చంద్రశేఖర్‌రావు

గన్‌ఫౌండ్రీ: చంద్రశేఖర్‌రావు గొప్ప మానవతావాది అని ప్రముఖ సాహితీవేత్త ఆచార్య కె. శివారెడ్డి అన్నారు. ఆదివారం రవీంద్రభారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో చంద్రశేఖర్‌రావు సాహితీ కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో యువ రచయిత వి.మల్లికార్జున్‌కు చంద్రశేఖర్‌రావు సాహిత్య పురస్కారాన్ని ప్రదానం చేశారు. తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షుడు నందిని సిధారెడ్డి, వాసిరెడ్డి నవీన్ పాల్గొన్నారు.

